بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 27.05.2016 (Telugu)

**మేము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఎందుకనగా మేము చిందర వందరం కాకుండా అతడు మమ్ములను రక్షించెను. మమ్ములను ఒక దండలో అల్లెను. ఇందుకే అహ్మదియ్య ఖిలాఫత్ సదా కొనసాగుటకు, కొనసాగించుటకు మేము అన్ని రకాల త్యాగము చేయుటకు సిద్ధముగా యున్నామని ప్రతిజ్ఞ చేయుచున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తరువాత ఏర్పడిన ఖిలాఫత్ నమ్మేవారికి మార్గదర్శనం చేయడంతో పాటు ఇతరులకు కూడ, ఇస్లాంతో భయపడేవారికి కూడ నిజమైన ఇస్లాం ఉదాహరణ చూపును.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 27.05.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేడు 27 మే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత ఇదే రోజు ఖిలాఫత్ ప్రారంభమైన విషయము ప్రతి ఒక్కరికి తెలుసు. ఇందుకే అహ్మదియ్య జమాఅత్‌లో ఈ రోజును ఖిలాఫత్ దినోత్సవముగా జరుపుకొందురు. మేము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఎందుకనగా మేము చిందర వందరం కాకుండా అతడు మమ్ములను రక్షించెను. మమ్ములను ఒక దండలో అల్లెను. ఇందుకే అహ్మదియ్య ఖిలాఫత్ సదా కొనసాగుటకు, కొనసాగించుటకు మేము అన్ని రకాల త్యాగము చేయుటకు సిద్ధముగా యున్నామని ప్రతిజ్ఞ చేయుచున్నాము. (ఇన్షాఅల్లాహ్) ఈ ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు ఒక తరం తరువాత మరో తరం సుస్థిరతతో త్యాగములు సమర్పించినదని అహ్మదియ్య జమాఅత్ 108 సం॥ చరిత్ర సాక్షిగా యున్నది. ఇప్పుడు జమాఅత్‌లో యున్న లేదా ఇన్షాఅల్లాహ్ తరువాత చేరే ప్రతి ఒక్కరికి ఈ ప్రతిజ్ఞను పాటించే అనుగ్రహమివ్వుగాక! దాసున్ని దేవుని దగ్గరకు చేయుట, అల్లాహ్ తఆలా సర్వ హక్కులను చెల్లించుటయే తన అవతరణ ఉద్దేశమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.

కొద్ది రోజుల క్రితం నేను scandinavia దేశములలో పర్యటించినాను. మీ ఉద్దేశములేమిటని అక్కడి మీడియా, విద్యావేత్తల సమూహము ప్రశ్నించెను. అల్లాహ్ తఆలా వేటినైతే పొందుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెనో అవే అహ్మదియ్య ఖిలాఫత్, అహ్మదియ్య జమాఅత్ ఉద్దేశములని నేను వారికి తెలిపితిని. అవేమనగా దాసున్ని అల్లాహ్ తఆలాకు దగ్గరగా చేయుటకు పూర్తిగా కృషి చేయుట. మానవ జాతి హక్కులు చెల్లించుట. ఇంతకు మించి మాకెలాంటి ఉద్దేశము లేదు. నేడు ప్రపంచము దేవున్ని మరచిపోతున్నట్లు మనము చూచుచున్నాము. ప్రజా సేవ పేరున స్వార్థములను పొందుటకు ప్రయత్నం చేయుచున్నారు. తద్వారా మరిన్ని ఆందోళనలు ఏర్పడుచున్నాయి. దేశముల, జాతుల మధ్య దూరములు పుట్టుచున్నవి.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ ప్రయాణములో కూడ మీడియాతో చాలా ఇంటర్వ్యూలు అయినవి. ఇతరులతో కలిసి మాల్మో మస్జిద్ ప్రారంభోత్సవముతో పాటు డెన్మార్క్, స్టాక్ హోమ్‌లో రెండు receptions జరిగినవి. ఇందులో ఇస్లాం, పవిత్ర ఖుర్ఆన్ సరియైన బోధన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఆదర్శము, ఖులఫాయె రాషిదీన్ ఆదర్శముల గురించి సంభాషణలు జరిగినవి. అనంతరం నేడు మాకు ఇస్లాం స్వచ్ఛమైన బోధన గురించి తెలిసినదని అధికులు బహిరంగంగా ప్రకటించిరి.

నేడు స్వచ్ఛమైన బోధన మాకు తెలిసినది, నేడు అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా ద్వారా మాకు ఇస్లాం స్వచ్ఛమైన బోధన తెలిసినదని అధికులు ప్రకటించినట్లు నేను ఇంతకు ముందు తెలిపితిని. మన వేడుకలలో

పాల్గొన్న ఇతరులపై ఎలాంటి ప్రభావము పడినదో తెలిసేందుకు నేను కొన్ని ఉదాహరణలను తెలుపుదునని హుజూర్ అనిరి.

డెన్మార్క్‌లోని ఒక హోటల్లో ఒక reception యుండెను. ఒక డేనిష్ అతిథి Stenhalfmen గారిట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము విని నాకు చాలా మనశ్శాంతి, సంతోషము కలిగినది. నేటి ఈ యుగంలో ఇటువంటి సందేశము ఎంతో అవసరమున్నది. స్కెండినేవియాలో ఖలీఫా పదములను మంచిగా అర్థము చేసుకోవాలని అనిరి.

డెన్మార్క్ పట్టణము నాకిస్కో ఒక కౌన్సిల్ సభ్యులు ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ప్రభావిత రూపంలో యుండెను. లక్షలాది ముస్లిములు ఎలాంటి భయము లేకుండా కేవలం శాంతి స్థాపన కొరకు ఒక ప్రకాశవంతమైన గోపురం వలె నిలిచియున్నందున నాకు చాలా ఆనందము కలిగినది. వీరు అహ్మదియ్య జమాఅత్‌నకు చెందినవారు.

చిత్రపటములకు పునాది వేయబడిన డెన్మార్క్‌లో అక్కడి ప్రజలతో నేనిట్లంటిని. దీనితో ద్వేషములు ఏర్పడును. అశాంతి ఏర్పడును. వినాశనము సంభవించును. మీకేమియును లభించదు. ఈ చిత్రపటములపై చర్చించుట వాస్తవానికి మా కొరకు ఎంతో సున్నితమైన విషయము. అయినను మీరెంతో ఉత్తమ పద్ధతిలో మాకు నచ్చచెప్పినారని వారు అంగీకరించిరి.

ఒక అతిథి ఇట్లనిరి. నేటి ఉపన్యాసము తరువాత ఇస్లాం గురించి ప్రజల అభిప్రాయము తప్పక మారును. ఇంకను ఇట్లనిరి. ఇస్లాంను ఇంకా మంచిగా అర్థము చేసుకొనుటకు నేనొక పవిత్ర ఖుర్ఆన్ కూడ తెప్పించుకొన్నాను. ఇందులో సూచనలు కూడ గలవు. నేటి సాయంత్రం తరువాత నా అల్ప విద్య గురించి నాకు తెలిసినది. నేను పవిత్ర ఖుర్ఆన్ కూడ చదువుతానని వారనిరి.

నాకిస్కో నగర ఒక అతిథి ఇట్లు వ్రాసిరి. మేము మీకు ఎంతో, వేల సంఖ్యలో కృతజ్ఞతలు తెలుపుచున్నాము. ఈ కాన్ఫరెన్స్ జీవితమంతా ఒక జ్ఞాపకార్థ క్షణంగా జ్ఞాపకముండును. అనుభవంగా గుర్తుండును. ఇంకా ఇట్లనిరి. కూపన్ హీగన్ నుండి నాకిస్కో వరకు తిరుగు ప్రయాణంలో ఒక ప్రత్యేక వాతావరణము ఏర్పడెను. ప్రయాణము మొత్తంలో ఈ కాన్ఫరెన్స్ గురించి మట్లాడుకున్నాము. మేమొక మంచి రోజు గడిపినాము, ఎంతో నేర్చుకొనుటకు మాకు లభించినదని ప్రతి ఒక్కరు ఏకాభిప్రాయముగా తెలిపిరి.

ఒక పత్రికాకారుడిట్లు తమ అభిప్రాయమును వెల్లడించెను. చాలా నేర్చుకున్నాను.  ప్రత్యేకంగా మీడియాలో చూపబడుచున్న ఇస్లాం ముఖము వాస్తవరహితమైనదను విషయంలో ఆలోచించుటకు ఖలీఫా ఉపన్యాసము నన్ను విధిలేకుండా చేసెను. విషయములన్నియు ప్రేమానురాగము, పరస్పర గౌరవము గురించే యుండెను. ఈ విషయములే శాంతికి మూలములని వారనిరి.

ఒక డేనిష్ మహిళ ఇట్లనిరి. నేటి కంటే ముందు ఇస్లాం గురించి అన్ని విషయములు ప్రతికూలంగానే యుండెడివి. మీడియా ద్వారా చూపబడుచున్న ఇస్లాం ముఖము పొరపాటను విషయమును ఇది నిరూపించినది. నేను చాలా భావోద్వేగానికి గురై ఉద్రేకము పొందినాను. జిహాద్ భావము తెలిపిన వ్యక్తితో నేను కలిసినాను. మీడియా అభిప్రాయ స్వేచ్ఛ, ప్రపంచములో శాంతి స్థాపనను సమన్వయమును కొనసాగించుట గురించి వారి మాటలు నాకు చాలా నచ్చినవి.

మరో డేనిష్ అతిథి ఇట్లనిరి. ఖలీఫా తమ ఉపన్యాసములో ఖుర్ఆన్ సూచనలిచ్చినారు. వీరి వద్ద కల్పిత పదములు కాక వాస్తవము కలిగియున్నావని దీనితోనే తెలియుచున్నది. నేను నిజము చెప్పినచో వాస్తవముగా ముస్లిములతో, మధ్య తూర్పులో జరుగుచున్న యుద్ధములతో డేనిష్ ప్రజలు చాలా భయపడుచున్నారు. అక్కడ జరుగుచున్నది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం లేదా వారి ధర్మ తప్పిదము కాక వారి బోధనను కల్పితం చేసినారని మాత్రము తెలిసినది.

విశ్వవిద్యాలయ ఒక విద్యార్థి ఇట్లనెను. నాపై, సభికులందరిపై ఇస్లాం శాంతియుత ధర్మమని నిరూపితమైనది. దీనిని ఖుర్ఆన్ సూక్తులతో నిరూపించినారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము వారి ఉత్తరాధికారుల ఉదాహరణలతో నిరూపించినారు. ఇది నాకెంతో నచ్చినది. అహ్మదియ్య జమాఅత్ ఉద్దేశములను కూడ స్పష్టము చేసినారు. ఇలా సరియైన ఇస్లాంను అర్థం చేసుకొనుటకు నాకు అవకాశము లభించినది.

మరో అతిథి ఇట్లనిరి. మా సమస్యలు, మాకు ఎదురగుచున్న సమస్యల గురించి మంచి పద్ధతిలో తెలిపినారు. ఖుర్ఆన్‌ను ఆధారంగా చేసుకొని ఆయా సమస్యల పరిస్కారము తెలుపుట చాలా గొప్ప విషయము. న్యాయము గురించి ఖుర్ఆన్ ఇంతగా తెలుపుచున్న విషయము నాకింతకు ముందు తెలియదు. ఇంకను ఇట్లనిరి. ఇస్లాం గురించి నా అభిప్రాయములు పూర్తిగా మారిపోయినవి. గతములో మీడియా చెప్పినదే నాకు తెలిసేది. గత కాలములో ముస్లిములు యూదులు, క్రైస్తవులతో సత్ప్రవర్తనగా మెలిగేవారను విషయము వారు తెలుపడం నాకు నచ్చినది. ఈ విషయము నా హృదయమును చాలా ప్రభావితం చేసెను.

హ్యుమేనిస్ట్ సొసైటికి చెందిన ఒక మహిళ ఇట్లనిరి. నాకు ఇస్లాం గురించి ఏమియును తెలియదు. కాని నేడు నేను చాలా నేర్చుకొన్నాను. సంపూర్ణ శాంతి గురించి ప్రజలకు అల్ప అవగాహన గలదు. కాని నేడు నేను చాలా నేర్చుకొన్నాను. ఈ విధంగా మీ ఖలీఫా నా ఉపాధ్యాయులని నాకు ఆనందము గలదు. ఖలీఫా సందేశమును డెన్మార్క్ అంతటా వ్యాపింపజేయవలెను. వారి సందేశమును మనము నమ్మవలెను, వారితో నేర్చుకోవలెను. ముస్లిములందరు క్రూరులని నేను భావించేదానిని. ఇటువంటి అభిప్రాయములు కలిగియున్నందున నేడు నేను శిగ్గుపడుచున్నాను.

ఒక డేనిష్ రాజకీయ వేత్త కీమ్ లోఫన్ హెూమ్ ఇట్లనిరి. ఇస్లాం సర్వ మతములకు స్వాతంత్ర్యమిచ్చునని మీ ఖలీఫా స్పష్టము చేసిరి. ఇంకను ఇట్లనిరి. ఖలీఫా పిలుపును ప్రపంచము వినవలసిన అవరసమున్నది. వారి పదములను దూర దూరము వరకు వ్యాపింపజేయవలెను. బహుశా మీరు చిన్న జమాఅత్ కావచ్చు. కాని మీ సందేశము చాలా పెద్దది.

ఉపాధ్యాయురాలైన ఒక డేనిష్ అతిథురాలు ఇట్లనిరి. నేడు నేను ఇస్లాం గురించి చాలా నేర్చుకొన్నాను. మీ ఖలీఫా తెలుపుచుండగా నేను వినిన మాటలను మొత్తం నా విద్యార్థులకు తెలిపెదను. మనము ఇస్లాం నుండి కాక ఉగ్రవాదము, క్రూరత్వము నుండి దూరముండవలెను. ఇస్లాం – ఉగ్రవాదము రెండు వేర్వేరు విషయములు.

మాల్మోలో కూడ 140 మంది కంటే ఎక్కువ స్వీడిష్ అతిథులు పాల్గొన్నారు. లోక్ సభ సభ్యులు, మాల్మో నగర మేయర్, సి.టి. పోలీస్ చీఫ్ , చర్చి ప్రతినిధులు, విశ్వవిద్యాలయముల ఆచార్యులు, వివిధ విభాగాలకు చెందిన వారు పాల్గొనిరి.

ఒక యూద అతిథి ఇట్లనిరి. నేటి ఈ రోజు నా కొరకు చాలా అవగాహన గలదైనది. ఎందుకనగా నేను ఇస్లాం గురించి చాలా నేర్చుకొన్నాను. ప్రేమానురాగం గురించి మాత్రమే గల ఒక ముస్లిం నాయకుని సందేశమును విని నేను చాలా ఆశ్చర్యానికి గురైనాను.

ఆసుపత్రిలో పని చేసే క్రైస్తవ ప్రీస్ట్ అయిన ఒక క్రైస్తవ మహిళ ఇట్లనిరి. మీ ఖలీఫా ఉపన్యాము నన్ను కుదిపివేసెను. నేను చాలా భావోద్వేగానికి లోనైనాను. నేడొక ముస్లిం నాయకుడు కేవలం శాంతి గురించే మాట్లాడుచుండగా నేను విన్నాను. ఇస్లాం ప్రజా సేవ ధర్మమని వారు నాకు బోధించిరి. వారి ఉపన్యాస గొప్ప భాగమేమనగా మానవజాతి తన సృష్టికర్తను గుర్తించవలెను. దేవునిపై పూర్తి నమ్మకముండవలెను. నా అభిప్రాయము కూడ ఇదే. మాల్మో నగర మేయర్ ఎండర్సన్ గారిట్లనిరి. మేము ఈ మస్జిద్‌ను శాంతి స్థాపన, ఏంటిగ్రేషన్‌కు కారణముగా భావించెదము.

ఒక పత్రికాకారుడు ఇట్లనెను. ఈ మస్జిద్ ఖర్చులు జమాఅత్ సభ్యులు స్వంతంగా చెల్లించినారను విషయము చాలా ఆశ్చర్యకరమైనది. ఇది నా కొరకు చాలా ఆశ్చర్యముగా యున్నది. ఎందుకనగా ఇది చిన్న నగదు కాదు. 30

మిలియన్ క్రోన్ల విషయము.

మాల్మో విశ్వవిద్యాలయములో బోధించే ఒక అతిథి ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ప్రభావితముగా యుండెను. శాంతి, ప్రేమ, సామరస్యము, అనుకూల, అంతర్జాతీయ సందేశము వారు మాకందిచిరి.

ఇదే విధముగా lund university Malmo లో ఇస్లామీయ ఆచార్యులు కూడ వచ్చియుండిరి. ఖలీఫా ఉపన్యాసము చాలా ఆసక్తికరముగా, ప్రభావము చేయునట్లుగా యుండెను. స్వీడిష్ సంస్థ చర్చ్ ఆఫ్ సేంటాలోజి చీఫ్ ఫర్ ఇన్ఫర్మేషన్ కూడ వచ్చి యుండిరి. ఖలీఫా తమ ఉపన్యాసములో ఒక వాక్యమనిరి. అది నాకు చాలా నచ్చినది. ఒక గొప్ప ప్రయోజనము కొరకు మనము మన స్వార్థములను వీడవలెను.

తల్లిదండ్రులు పోలిష్ అయిన ఒక మిత్రులు మైకల్ స్వీడన్‌లోనే యుంటున్నారు. ఇట్లనిరి. ఉపన్యాసము అన్ని విధాలా సంపూర్ణంగా యుండెను. ఇందులో శాంతి, పరస్పరము సహాయము చేయుట గురించి సందేశముండెను. ఇట్లనిరి. నాకు దేవుని పట్ల నమ్మకము గలదు. కానిక్కడ ఇతరులు నమ్మరు. దేవునిపై నమ్మకము గల, సృష్టికర్తపై గట్టి నమ్మకము గల వ్యక్తి స్వీడన్ వచ్చినందుకు నాకు చాలా గర్వము గలదు.

ఒక స్వీడిష్ అతిథి తమ అభిప్రాయములను ఇట్లు వ్యక్తపరచిరి. ఈ సాయంత్రము నన్ను చాలా ప్రభావితము చేసెను. ఇస్లాం ఏమిటో నాకు తెలిసినది. ఖలీఫా కొన్ని నిమిషములలోనే చాలా అంశములపై మాట్లాడిరి. ఇస్లాంను ఎలా రక్షించిరో నేనింతకు ముందు వినలేదు.

ఒక క్రైస్తవ పాద్రి ఇట్లనిరి. మీ ఖలీఫా ఉపన్యాసములోని ప్రతి అక్షరముతో నేను ఏకీభవించుచున్నాను. ప్రత్యేకంగా నాకు వారి విషయము నచ్చినది. మనము దేవున్ని స్మరించుకోవలెను, ఇదే ధర్మమునకు పునాది. వారు ఆరంభములో ఖుర్ఆన్ చదవడం నన్ను ఎంతగానో ప్రభావితం చేయునట్లు, ఆధ్యాత్మికముగా యుండెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇటువంటి అభిప్రాయములు ఎన్నో యున్నవి. బౌద్ధులు కూడ యున్నారు, క్రైస్తవులు కూడ యున్నారు. ఇస్లాం బోధన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము నిశ్చయముగా ఉగ్రవాదమునకు విరుద్ధముగా యున్నదని ప్రతి ఒక్కరు అభిప్రాయపడిరి.

లోక్ సభ సభ్యులుకొరు ఇట్లనిరి. ఖలీఫా ప్రతి చోట, ప్రతి వేదికలో ఇస్లాంనకు ప్రాతినిధ్యం వహించవలెను. ప్రజలు వారి మాటలను వినవలెను. ఇస్లాం గురించి ఎవరికైనా ఏదైనా భయము యున్నచో అది నేడు తొలగి పోయినది.

హుజూర్ పుర్‌నూర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ఖుత్బా చివరలో ఇట్లనిరి. దైవ కృపానుసారము రేడియో, టెలివిజన్, పత్రికల ద్వారా లక్షలాది మందికి ఇస్లాం సందేశమందినది. మనము మన వసతులను చూచినచో ఇంత పెద్ద సంఖ్యలో మనము ఇస్లాం సందేశము అందించగలమని మనము ఊహించలేము. కాని ఈ సందేశమును ప్రపంచ కోణముల వరకు అందించాలని అల్లాహ్ తఆలా నిర్ణయించినప్పుడు ఎవరు ఆపగలరు. ఏ ప్రాపంచిక శక్తి ఆపలేదు. సదా విశ్వసనీయతతో అహ్మదియ్య ఖిలాఫత్‌తో ప్రతి అహ్మదీ సంబంధము కలిగియుండుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించవలెనని మనము దుఆ చేయవలెను. ఇలా అల్లాహ్ తఆలా వాగ్దానములు మరింత వైభవముగా పూర్తి అగునట్లు మనము చూచెదము.

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,
..................................................................................
..................................................................................
..................................................................................